వైద్యులు సమయపాలన పాటించాలి

సీహెచ్‌సీని సందర్శిస్తున్న కాయకల్ప బృందం వైద్యులు

రామాయంపేట, మార్చి 26: వైద్యులు సమయ పాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని గాంధారి ప్రభుత్వ దవాఖాన కాయకల్ప బృందం డాక్టర్ సంగీత్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం రామాయంపేట సీహెచ్‌సీకి విచ్చేసిన కాలయకల్ప బృందం దవాఖానలోని రోగుల గదులు, ఐసీటీసీ సెంటర్, ల్యాబ్ ఫార్మసీ, ఆరోగ్యశ్రీ ఇంజక్షన్ గది, ఇన్‌పేషంట్, అవుట్ పేషంట్, ఆయుర్వేదిక్, పోస్టుమార్టం గది, హెర్బల్ గార్డెన్ తదితర వాటిని సందర్శించారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ లింబాద్రిని వివరాలడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు సంపత్‌కుమార్ మాట్లాడారు. రామాయంపేట ప్రభుత్వ దవాఖాన సీహెచ్‌సీలో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్నారన్నారు. వైద్యులు సెలవుల జోలికి పోకుండా రోజూ డ్యూటీలకు వచ్చి రోగులకు సేవలందించాలన్నారు. త్వరలోనే డెంటల్ వైద్యులను సమకూరుస్తామన్నారు. అనంతరం వైద్యుల హాజరు పట్టికను ఆయన పరిశీలించారు.

డీలర్లకు రేషన్ బియ్యం తూకం వేసి ఇవ్వాలి

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న జిల్లాలోని రేషన్ డీలర్లు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 26: జిల్లాలోని గోదాముల్లో సన్న బియ్యం తూకం వేసి రేషన్ దుకాణాలకు సరఫరా చేయాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, అదనపు కలెక్టర్, పౌర సరఫరాల అధికారులకు విన్నవించారు. బుధవారం డీఎస్‌వో, డీఎమ్‌లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నందున గోదాంలోని వే బ్రిడ్జిలతో రేషన్ దుకాణాల డీలర్‌కు ముందే బియ్యం తూకం వేసి ఇవ్వాలని కోరారు. గోదాంలో బియ్యం తూకం వేసి ఇవ్వకపోవడంతో సంచికి ఒకటి, రెండు కిలోల వరకు తక్కువగా వస్తున్నాయని, దీంతో డీలర్లు నష్టపోతున్నారన్నారు. ఒకే లారీలో 3 దుకాణాలకు బియ్యం తూకం లేకుండా చినిగిపోయిన సంచుల్లో పంపిస్తున్నారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు సుధాకర్, ప్రభాకర్, బ్రహ్మానందరెడ్డి, భిక్షపతి, ముజీబ్, ఆజయ్, నర్సింలు, నర్సోజీ, రవిగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, శంకరయ్య, అంతాగౌడ్ పాల్గొన్నారు.

పలువురికి కంఠారెడ్డి ఆర్థిక సాయం

రామాయంపేట, మార్చి 26: అక్కన్నపేటకు చెందిన బండమీది కమలాకర్-స్వరూప దంపతుల కుమార్తె వివాహానికి మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రూ.5వేల నగదును బీఆర్ఎస్ కార్యకర్తలు నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌సాగర్, నర్సింహులు, రాజు, నరసింహులు, గంగరాములు, శ్రీనివాస్, గంగాధర్, పద్మయ్య ఉన్నారు. అనంతరం ఝాన్సీలింగాపూర్‌కు చెందిన వడ్డె సిద్దిరాములు(50) తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కంఠారెడ్డి రూ.5వేలు పంపించారు.

గుండెపోటుతో జర్నలిస్టు మృతి

సత్యం (ఫైల్)

నిజాంపేట, మార్చి 26: మండలంలోని నస్కల్ గ్రామానికి చెందిన బీబీపేట సత్యం (36) కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలంలో కొంతకాలంగా స్థిరపడి, జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో సత్యం మృతి చెందాడు. ఆయన మృతికి మాజీ ఎంపీపీ సిద్ధిరాములు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు.అంత్యక్రియలు కుటుంబసభ్యులు స్వగ్రామం నస్కల్‌లో నిర్వహించారు. జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చేగుంట, మార్చి 26: వడియారం గ్రామానికి చెందిన కుర్ర లక్ష్మీ మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మండల యూత్ నాయకుడు సాయికుమార్‌గౌడ్ బుధవారం పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆయనతో అంకన్నగారి వెంకట్‌గౌడ్, ఏకలవ్య సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చేగుంట, మార్చి 26: మండల కేంద్రంలో చలివేంద్రం, మజ్జిక కేంద్రాన్ని జిల్లా వాలీబాల్ ఆసోసియేషన్ అధ్యక్షుడు అయిత పరంజ్యోతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనక్ ప్రవీణ్‌కుమార్ తదితరులు ప్రారంభించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

చిలిపిచెడ్, మార్చి 26: నర్సాపూర్ నియోజకవర్గం ప్రజల కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి అన్నారు. బుధవారం రాందాస్‌గూడకు చెందిన గాండ్ల సత్యనారాయణకు రూ.28500ల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

ఆర్థిక పురోగతికి రాజీవ్ యువ వికాసం

- రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తుల స్వీకరణ
- కలెక్టరేట్‌లో రాజీవ్ యువ వికాసం హెల్ప్‌డెస్క్ ప్రారంభం
- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్
- రామాయంపేటలో మీసేవ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్
- నార్సింగి పీహెచ్‌సీ సందర్శన

రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

చేగుంట: నార్సింగిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

మెదక్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థిక సాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. కలెక్టరేట్‌లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ప్రారంభం పోస్టర్‌ను ఆవిష్కరించారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ/ఈడబ్ల్యూఎస్ యూనిట్లు ఖరారు చేయాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు చివరి తేదీ ఏప్రిల్ 5, మండల స్థాయి కమిటీ అర్హుల ఎంపికలు ఏప్రిల్ 6 నుంచి, మే 20 వరకు ఉంటాయన్నారు. జిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితా పరిశీలన, మంజూరు మే నెల 21 నుంచి 31 వరకు ఉంటాయన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేశ్, డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్, ఎస్సైమ అధికారి విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ఓబీఎంఎంఎస్‌లో దరఖాస్తు ప్రక్రియ చేయాలి

రామాయంపేట, మార్చి 26: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందని కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం రామాయంపేటకు విచ్చేసిన కలెక్టర్ మీసేవ కేంద్రానికి వెళ్లి రాజీవ్ వికాస పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతిఒక్కరూ రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు మీసేవలో ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రజినీకుమారి, ఆర్ఐ.గౌస్ తదితరులు ఉన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

చేగుంట, మార్చి 26: ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. నార్సింగిలోని పీహెచ్‌సీని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలోని ఓపీ రిజిస్టర్, వైద్యుల హాజరు పట్టికలు, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్ దవాఖానలకు దీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో దవాఖానల్లో వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నార్సింగి పీహెచ్‌సీ వైద్యాధికారి రవికుమార్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

రామాయంపేట: పట్టణంలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రాహుల్‌రాజ్

రజకుల విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలి

కొల్చారం: సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్: ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న యువకులు

- నర్సాపూర్ డివిజన్‌ను చార్మినార్ జోన్‌లో కలపాలి
- సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, మార్చి 26: తెలంగాణ రజక సంఘానికి సంబంధించిన రూ.300 కోట్ల విద్యుత్ బకాయిలను ప్రభుత్వం మాఫీ చేయాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అసెంబ్లీలో బుధవారం ప్రస్తావించారు. సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్నప్పుడు రజకులకు ఇచ్చిన హామీని గుర్తు చేశారు. బకాయిలతో పాటు ఫెడరేషన్ లోన్లు ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన రజకుల కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చార్మినార్ జోన్‌లో కలపాలి

నర్సాపూర్ రెవెన్యూ డివిజన్‌ను చార్మినార్ (జోన్-6), మల్టీ జోన్-2లో విలీనం చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని యువకులు కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల ఆమె నివాసంలో నర్సాపూర్ యువకులు కలిసి సార్వత్రిక ఉద్యోగ అవకాశాలపై తమకు ఎదురవుతున్న సమస్యలు వివరించారు. యువకులు మాట్లాడుతూ నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల (జోన్-3)లో ఉండడంతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, చర్యలు తీసుకుంటామనని హామీ ఇచ్చారన్నారు. చౌటి నవీన్, భరత్‌రాం, అభిరామ్, నవదీప్, ఓంకార్, ఉదయ్‌కిరణ్, దీపక్, సుజిత్ కలిశారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

కొల్చారం, మార్చి 26: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఎనగండ్ల గ్రామానికి చెందిన లంబాడి సునీత అనారోగ్యంతో నగరంలోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఆమెకు ఆపరేషన్ నిమిత్తం రూ.1.10 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హైదరాబాద్‌లోని మాదాపూర్ తన నివాసంలో బాధిత కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సత్యంగౌడ్, శివశంకర్‌రావు, మహేందర్‌రెడ్డి, అజ్జు, గౌరీశంకర్ గుప్తా, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సజావుగా పదో తరగతి పరీక్షలు

మెదక్ అర్బన్: పది పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ/నర్సాపూర్, మార్చి 26: పదో తరగతి పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయి. బుధవారం గణితం పరీక్ష జరిగింది. జిల్లా వ్యాప్తంగా 68 పరీక్షా కేంద్రాల్లో 10,420 మందికి 10,393 మంది హాజరయ్యారు. మెదక్, కౌడిపల్లి, నర్సాపూర్‌లో అదనపు కలెక్టర్ నగేశ్, తూప్రాన్, మాసాయిపేట, చేగుంట, మెదక్ మండలాల్లో 10 పరీక్షా కేంద్రాలను డీఈవో రాధాకిషన్ సందర్శించారు. హవేళీ ఘనపూర్, మెదక్, రేగోడ్, అల్లాదుర్గం, పెద్ద శంకరంపేట, టేక్మాల్, కొల్చారం మండలాల్లోని 24 పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో 99.74 శాతం హాజరైనట్లు డీఈవో తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

పది పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

మెదక్ అర్బన్, మార్చి 26: జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పది పరీక్ష కేంద్రాలను పరిశీలించి, అక్కడ బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు కనీస సదుపాయాలు, మెడికల్ సేవల గురించి పర్యవేక్షించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

నర్సాపూర్‌లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నగేశ్

రాయితీపై వ్యవసాయ పరికరాల అందజేత

నిజాంపేట/ నర్సాపూర్,మార్చి26: మహిళా రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం అందజేస్తున్నదని ఏవో సోమలింగారెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం, ఇతర మహిళా రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. తమ పట్టా పాస్‌బుక్, బ్యాంకు ఖాతా బుక్కు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను దరఖాస్తు ఫారానికి జతచేసి అందజేయాలన్నారు. మండలానికి 3 బ్యాటరీ స్ప్రేయర్లు, 3 పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్, కల్టివేటర్, బ్రష్‌కట్టర్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 29 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ఎస్సీ, ఎస్టీ, జనరల్ మహిళలు మాత్రమే దీనికి అర్హులని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం రాయితీ, జనరల్ రైతులకు 40 శాతం రాయితీపై ఈ పరికరాలను అందించనున్నట్లు తెలిపారు. లక్ష రూపాయల లోపు లబ్ధి పొందే రైతులు కనీసం ఎకరం లోపు భూమిని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఒక లక్ష లేదా అంతకన్న ఎక్కువ లబ్ధి పొందే రైతులు కచ్చితంగా ఎకరం అంతకంటే ఎక్కువ భూమి కలిగి ఉండాలని సూచించారు.

కృత్రిమ మేధ ల్యాబ్‌ను సందర్శించిన డీఈవో



చేగుంట: బాండ్ అందజేస్తున్న డీఈవో

తూప్రాన్: ల్యాబ్‌ను సందర్శించిన డీఈవోరాధాకిషన్

తూప్రాన్, మార్చి 26: తూప్రాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను డీఈవో రాధాకిషన్ బుధవారం సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్, కృత్రిమ మేధ (ఏఐ) ల్యాబ్‌ను సందర్శించి, కంప్యూటర్ ద్వారా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తెలుగు, గణిత ప్రతిభా పాటవాలను పరిశీలించారు. హెచ్ఎం పట్లోరి లక్ష్మణ్ ఉన్నారు.

సీఆర్పీ కుటుంబానికి ఆర్థిక సాయం

చేగుంట, మార్చి 26: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్పీ ఎర్ర శ్రీనివాస్ కుటుంబానికి నర్సాపూర్ మండల ఉపాధ్యాయుల ద్వారా సేకరించిన రూ.1.01,500లను ఆయన కుటుంబీకులకు డీఈవో రాధాకిషన్ బుధవారం అందజేశారు. చేగుంటలోని ఎంఆర్సీ కార్యాలయంలో ఎర్ర శ్రీనివాస్ పనిచేసేవాడు. ఆయన సతీమణి లక్ష్మికి రూ.లక్షా1500లు ఎస్‌బీఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో తారాసింగ్, ఉపాధ్యాయులు సౌమ్య, సంతోష్‌కుమార్, భీమ్ల, అశోక్, ఆపరేట్లర్లు రూప, బాలగౌడ్ తదితరులున్నారు.

నెల రోజులు దాటినా కూలీ డబ్బు లివ్వరా?:సీఐటీయూ

రామాయంపేట, మార్చి 26: నెల రోజులు దాటుతున్న ఉపాధి కూలీలకు కూలి డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని సీఐటీయూ నాయకరాలు బాలమణి డిమాండ్ చేశారు. బుధవారం అక్కన్నపేట శివారులో జరుగుతున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులు చేసి ఐదు వారాలు గడిచినా ప్రభుత్వం తమకు డబ్బులు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని కూలీలు తెలిపారు.

ఉపాధి కూలీలకు సర్వర్ సమస్య

చిలిపిచెడ్, మార్చి 26: గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వం కూలీ హాజరును ఫోన్ యాప్ ద్వారా పనులు ప్రారంభించిన సమయం, ముగించిన తర్వాత ఫోన్‌లో ఆప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం తెలిపింది. మండలంలోని చండూర్‌లో సోమ, మంగళవారంలో ఫోన్ యాప్‌కు నెట్ వర్క్ సమస్యతో సర్వర్ కాలేదని, ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. దీంతో కూలీలు గంటల పాటు ఎండలో నిల్చున్నారు. ఫోన్ ద్వారా సర్వర్ సమస్య రాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు.

‘బీఆర్ఎస్‌పై, నాపై మీ ప్రేమాభిమానాలు ఉండాలి’

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 26: బీఆర్ఎస్ పార్టీపై, తనపై మీ ప్రేమాభిమానాలు ఎప్పటికీ ఇలాగే ఉండాలని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు విజయవంతమైంది. ఇఫ్తార్ కోసం బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బట్టి జగపతి, మాజీ కౌన్సిలర్లు రెండు రోజుల నుంచి విందు కోసం అహర్నిషలు కృషి చేశారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామాయంపేట: ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ చంద్రపు శోభాకొండల్‌రెడ్డి కుటుంబీకులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట: బీఆర్ఎస్ నాయకుడు ఒద్ది స్వామి కుటుంబీకులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

ఎండిన వరి పంటను పరిశీలించిన ఆర్డీవో

ఎండిన పంటను పరిశీలిస్తున్న ఆర్డీవో

నిజాంపేట, మార్చి 26: నిజాంపేటలో రైతు నర్సింహులుకు చెందిన ఎండిపోయిన వరి పంటను మెదక్ ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. ఎండతీవ్రత అధికంగా ఉండడంతో భూగర్భజలాలు గణనీయంగా అడుగంటుతున్నాయని ఆర్డీవో తెలిపారు. రైతులు దిగులు చెందవద్దని, నీటిని వృథా చేయకుండా యాజమాన్య పద్ధతులు పాటించి, పంటలు కాపాడుకోవాలని సూచించారు. ఆర్డీవో వెంట ఎంపీడీవో రాజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రమ్యశ్రీ, ఏవో సోమలింగారెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీవో నర్సింహారెడ్డి, ఏఈవో శ్రీలత, రైతులు ఉన్నారు.

రేపు సోమక్కపేట సహకార సంఘ సమావేశం

చిలిపిచెడ్, మార్చి 26: సోమక్కపేట సహకార సంఘం సమీక్ష సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం చైర్మన్ ధర్మారెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు, సభ్యులు హాజరుకావాలని తెలిపారు.

గ్రామాల్లో గట్టి నిఘా ఉండాలి

చిలిపిచెడ్, మార్చి 26: చిలిపిచెడ్ పోలీస్‌స్టేషన్‌ను నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి బుధవారం సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు, ఘటనలపై ఎస్సై నర్సింహులును వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఆగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేయాలన్నారు.

నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు ఇవ్వాలి

రామాయంపేట, మార్చి 26: గురుకుల పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. బుధవారం రామాయంపేటకు విచ్చేసిన ఆర్డీవో గురుకుల పాఠశాల సందర్శన, పదోతరగతి పరీక్షా కేంద్రాల్లో తనిఖీ నిర్వహించారు. రెవెన్యు కార్యాలయానికి చేరుకుని గేటు వద్ద నిలబడి బైకులపై వస్తున్న వారిని పట్టుకుని, హెల్మెట్ ధరించిన వారికే లోనికి వచ్చే అర్హత ఉంటుందని గేటుకు అడ్డంగా నిలబడ్డారు. ఆర్డీవో వెంట రామాయంపేట తహసీల్దార్ రజినీకుమారి, ఆర్ఐ.గౌస్ ఉన్నారు.

నల్లపోచమ్మ హుండీ ఆదాయం 6.74 లక్షలు

కౌడిపల్లి, మార్చి 26: తునికి నల్లపోచమ్మ జాతర సందర్భంగా బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ఆదాయం రూ.6.74 లక్షలు వచ్చినట్లు ఈవో రంగారావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దుర్తి తైబజార్ రూ.10.67 లక్షలు

వెల్దుర్తి, మార్చి 26: వెల్దుర్తి పట్టణ తైబజార్ వేలం రూ.10.67 లక్షలు పలికింది. బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఈవో బలరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో తొమ్మిది మంది రూ.10 వేల చొప్పున డిపాజిట్ చెల్లించారు. వెల్దుర్తికి చెందిన దండెం ఆదర్శ్ అందరికంటే అత్యధికంగా రూ.10.67 లక్షలు పాడి వేలాన్ని దక్కించుకున్నాడు.

మహిళ లను దూషించిన వ్యక్తులు అరెస్ట్

మెదక్ అర్బన్, మార్చి 26: మద్యం మత్తులో మహిళలను దూషించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు మెదక్ పట్టణ సీఐ నాగరాజ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పాత బస్టాండ్ వద్ద మద్యం మత్తులో మహిళలను దూషించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సాయినగర్ కాలనీకి చెందిన గిరికల మహేశ్‌కుమార్, నర్సిఖేడ్ కాలనీకి చెందిన ప్రదీప్‌కుమార్‌ను అరెస్ట్ చేసి వారి వెహికల్స్‌ను సీజ్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

నర్సాపూర్, మార్చి 26: నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శివంపేట్ మండలం గూడూర్ గ్రామానికి చెందిన న్యాయవాది జిన్నారం శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కౌడిపల్లి, మార్చి 26: రోజూ ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని మెనూ ప్రకారం అందజేయాలని డీడబ్ల్యూవో అధికారిని హైమావతి అన్నారు. బుధవారం కౌడిపల్లిలోని 2, 3, 5 అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు . రికార్డులు పరిశీలించి కేంద్రాల్లో అమలవుతున్న ఫ్రీ స్కూల్, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు, తల్లులతో కలిసి భోజనం చేశారు. అంగన్‌వాడి టీచర్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏడబ్ల్యూఎస్‌ను తనిఖీ చేసిన సీపీవో

తనిఖీ చేస్తున్న సీపీవో

మెదక్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): మెదక్‌లోని రెయిన్ గేజ్, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ (ఏడబ్ల్యూఎస్)ని సీపీవో బద్రీనాథ్ తనిఖీ చేశారు. మెదక్‌లోని తహసీల్ కార్యాలయంలో వానకాలానికి ముందు అన్ని రెయిన్ గేజ్ స్టేషన్‌లు, ఏడబ్ల్యూఎస్ స్టేషన్లు సక్రమంగా పనిచే